నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదర్‌నగర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): అడ్డగుట్ట 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తులసీనగర్, హెచ్ఎంటీహిల్స్ కాలనీ, భాగ్యనగర్ ఫేజ్-3లో విద్యుత్ ఉండదన్నారు.



అయ్యప్ప స్వాముల పీఠం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావు

అయ్యప్ప మాలధారులకు అల్పాహారం పంపిణీ ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప స్వాములకు పోచమ్మ ఆలయ ప్రాంగణం కేరాఫ్‌గా నిలుస్తోందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ మేరకు శ్రీ ధర్మశాస్త్ర భక్తసమాజం ఆధ్వర్యంలో 9వ ఏట అయ్యప్ప మాలధారులకు మధ్యాహ్నం భిక్ష, సాయంత్రం అల్పాహారం కార్యక్రమాన్ని గురువారం పోచమ్మ ఆలయ ప్రాంగణంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. అయ్యప్ప మాలధారులకు పీఠం, అల్పాహారం, భిక్ష ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పూచ రాంబాబు, బీఎస్ఎన్ రాజు, నూతి రాంబాబు నాయుడు పాల్గొన్నారు.



గరికపాటిని సన్మానిస్తున్న బండి రమేష్, విజయ్‌కుమార్ చౌదరి

గరికపాటి నరసింహారావుకు సత్కారం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : దసరా ఉత్సవాల్లో భాగంగా గరికపాటి నరసింహారావును కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ విజయదుర్గా ఉమామహేశ్వర ఆలయంలో ఘనంగా సత్కరించారు. గరికపాటి ప్రవచనాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రమేష్, ఆలయ కమిటీ ఛైర్మన్ విజయకుమార్ చౌదరి ఆయన్ను ఘనంగా సత్కరించారు. శుక్రవారం మధ్యాహ్నం అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, కేవీఎస్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 19, వంకాయ 35, బెండకాయ 35, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 45, కాకరకాయ 32, బీరకాయ 40, క్యాబేజీ 19, బీన్స్ 65, క్యారెట్ 33, గోబి పువ్వు 25, దొండకాయ 35, చిక్కుడుకాయ 55, గోరు చిక్కుడు 23, బీట్‌రూట్ 28, క్యాప్సికం 53, ఆలుగడ్డ 23, కీర 28, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 40, ఆ కాకరకాయ 90. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

రోడ్డుపై డీసీఎం బోల్తా



ఐడీఎల్ ట్యాంక్ మార్గంలో పడిపోయిన డీసీఎం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్ మార్గంలో ఓ డీసీఎం వ్యాన్ బోల్తా పడింది. రెయిన్‌బో విష్టాస్ వైపు నుంచి కూకట్‌పల్లికి వస్తున్న డీసీఎం శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో స్క్రాప్ లోడ్‌తో వెళ్తుండగా ఒక్కసారిగా పడిపోయింది. ఇంజన్ ఉన్న బాడీకి ఏమీ కాలేదు. వెనకాల ఉన్న బాడీ ఒకవైపు ఒరిగి రోడ్డుపై పడిపోయింది. అధిక లోడ్ కారణంగానే జరిగి ఉంటుందని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. సమాచారం అందుకున్న కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఎస్‌హెచ్‌వో ముత్తుయాదవ్ ఆదేశాలతో క్రేన్ సహాయంతో పక్కకు తీశారు. దీంతో ఆ మార్గంలో రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



హైదర్‌నగర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీలో రోడ్డు పక్కన ఓ వ్యక్తి మృతిచెంది ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

మియాపూర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మియాపూర్ ప్రగతి ఎన్‌క్లేవ్ పార్కులో అక్టోబరు 4న సాయంత్రం విజయదశమి ఉత్సవ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రాంత కుటుంబ ప్రబోధన్ సంయోజక్ మురళీధర్ రెడ్డి హాజరై ఉపన్యాసం ద్వారా మార్గదర్శనం చేస్తారని ఆర్ఎస్ఎస్ నాయకులు మనోజ్ కుమార్ తెలిపారు. కార్యక్రమం అనంతరం ఇస్కాన్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ ఉంటుందని, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



మూసాపేట ఫ్లైఓవర్‌పై రోడ్డు గుంతలమయంగా మారింది. రోడ్లపై గుంతల కారణంగా పలువురు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గత రెండు నెలలుగా ఇదే పరిస్థితి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- హైటెక్‌సిటీ, (ఆంధ్రజ్యోతి)



గాయత్రీనగర్‌లో దుర్గామాత విగ్రహానికి విరాళం ఇచ్చిన బీవీరావును సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు



స్వాన్‌లేక్ గేటెడ్ కమ్యూనిటీలో శమీ పూజలో స్థానికులు



కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్ వినాయక టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ దహనంలో కల్యాణ్ వర్మ, శేఖర్‌రెడ్డి, కోదండరామయ్య తదితరులు

వైభవంగా విజయదశమి వేడుకలు



మూసాపేట్‌లో రావణ దహన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, కాంగ్రెస్ బీ-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా రోజున రావణ దహనం చేశారు. కేపీహెచ్‌బీ రమ్య గ్రౌండ్‌లో పట్లోళ్ల సాయినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో దసరా సంబరాల్లో మాజీ కౌన్సిలర్ హరీష్‌రెడ్డి, మూసాపేట్, ముష్కిపేట్‌లలో జరిగిన కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్‌కుమార్, పగుడాల బాబురావు, కాంగ్రెస్ పార్టీ బీ-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు పాల్గొన్నారు. కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్‌లో వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కల్యాణ్ వర్మ, శేఖర్‌రెడ్డి, కోదండ రామయ్య పాల్గొన్నారు. తొలుత షమీ పూజ చేసి, అనంతరం రావణ దహన కార్యక్రమం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన రావణ దహన కార్యక్రమాలను వీక్షించడానికి జనం భారీ సంఖ్యలో హాజరయ్యారు.



కేపీహెచ్‌బీ రమ్య గ్రౌండ్ రావణ దహన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పన్నాల హరీష్‌రెడ్డి, పట్లోళ్ల సాయినాథ్‌రెడ్డి

అల్లాపూర్ పరిధిలో..

అల్లాపూర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్, మూసాపేట్, మోతీనగర్‌లలో విజయదశమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం సాయంత్రం రావణ కాష్ట (రామ్ లీలా) కార్యక్రమంలో భాగంగా పలు ప్రాంతాల్లో రావణ దహనం చేశారు. అనంతరం కుటుంబ సమేతంగా జమ్మి చెట్టు పూజలకు బయలుదేరి శమి పూజలో పాల్గొన్నారు. ఒకరికొకరు జమ్మి పెట్టి దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. వివేకానంద నగర్, తులసి నగర్, గాయత్రి నగర్‌లలో జరిగిన రామ్‌లీలా కార్యక్రమంలో రావణ దహనం చేశారు.



కూకట్‌పల్లి తాండ్ర పాపారాయుడు సర్కిల్ వద్ద ధర్మధ్వజం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్

కూకట్‌పల్లిలో..

హైదర్‌నగర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): దసరా పర్వదినం సందర్భంగా కూకట్‌పల్లి సీతారామచంద్ర దేవస్థానంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. కూకట్‌పల్లి రామాలయం నుంచి తాండ్ర పాపారాయుడు సర్కిల్ వరకు ధర్మధ్వజం (కాషాయ జెండాను)ను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, వడ్డేపల్లి రాజేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ రంగారావు పాల్గొన్నారు.



ముష్కిపేట్‌లో వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు తదితరులు



కూకట్‌పల్లి సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైడ్రా కూల్చివేతలు మళ్లీ ఉంటాయా?

అక్టోబరులో ఉంటాయని గతంలోనే ప్రకటించిన అధికారులు
ఆందోళనకు గురవుతున్న కబ్జా స్థలాల్లో ఇల్లు నిర్మించిన వారు



హైడ్రా అధికారులు కూల్చివేసిన దృశ్యం(పాత చిత్రం)

గాజులరామారం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ నిర్మాణాలను గత నెలలో హైడ్రా అధికారులు పలు శాఖల అధికారుల సమన్వయంతో కూల్చివేసిన విషయం తెలిసిందే. అక్టోబరులో మళ్లీ భారీ స్థాయిలో కూల్చివేతలు చేపడతామని స్థానికులకు చెప్పి వెళ్లారు. ఈ నేపథ్యంలో కబ్జాదారులు వెన్నులో వణుకు పుడుతోంది. గాజులరామారం డివిజన్‌లోని ప్రభుత్వ సర్వే నెంబరు 307లోని గాలి పోచమ్మ, బాలయ్య బస్తీల్లో సుమారు 275 వరకు హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాల కూల్చి వేతలు చేపట్టారు. సెప్టెంబరులో మళ్లీ కూల్చివేతలు చేపడతామన్న అధికారుల హెచ్చరికల నేపథ్యంలో కబ్జాదారుల నుంచి స్థలాలు కొని ఇళ్లు నిర్మించిన వారు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారు. ప్రభుత్వ సర్వే నెంబరు 329, 342ల్లో కొన్ని బస్తీలు ప్రభుత్వ భూముల్లో వెలిశాయి. ఈ బస్తీల్లో కూల్చి వేతలు ఉంటాయా? లేక రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో ఆపుతారా? అనేది వేచి చూడాల్సిందే. ఏదేమైనా హైడ్రా అధికారులు కూల్చి వేతలతో కొనుగోలుదారులు అయోమయంలో పడి పోతున్నారు. 'మా డబ్బులు మాకిచ్చి.. మీ ప్లాట్లను మీరు తీసుకోండి' అని కబ్జాదారులను నిలదీస్తున్నారని పలువురు అంటున్నారు. ఈ అంశం దేవేందర్‌నగర్ ప్రాంతంలో చర్చాంశనీయంగా మారింది. ఈ నెలలో హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తే సుమారు 10 బస్తీల వరకు నేల మట్టమయ్యే అవకాశం ఉంది

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

బాలానగర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరానగర్‌లో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై బాలానగర్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.38,530 నగదు, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతుండగా పట్టుబడిన సిరిపురం కొండల్‌రావు(24), కోట చిన్నబాబు(45), లక్ష్మీనారాయణ(26), బి.శివ(29), వి.వెంకటరమణ(25)లపై కేసు నమోదు చేసినట్లు బాలానగర్ సీఐ టి.నర్సింహారాజు తెలిపారు.

మహిళ మెడలోని పుస్తెలతాడు స్నాచింగ్

గాజులరామారం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ఊరు నుంచి బంధువుల ఇంటికి వస్తున్న మహిళ మెడలో నుంచి మూడు తులాల పుస్తెలతాడును గుర్తు తెలియని వ్యక్తి బైక్‌పై వచ్చి లాక్కెళ్లాడు. సూరారం సీఐ సుధీర్ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం మద్దూరు గ్రామానికి చెందిన ఇందిర (50) శుక్రవారం సూరారంలో ఉంటున్న బంధువుల ఇంటికి బయలుదేరింది.. జీడిమెట్ల బస్ డిపో దగ్గర బస్సు దిగి సూరారం వైపు మెయిన్ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా, బైక్‌పై ఆమెను వెంబడించిన దుండగుడు ఒక్కసారిగా పుస్తెలతాడును లాక్కెళ్లేందుకు యత్నించాడు. దీంతో బాధితురాలు పుస్తెలతాడును రెండు చేతులతో పట్టుకోగా పట్టుతప్పి కింద పడింది. అయినా దుండగుడు వదలకుండా రోడ్డుపై ఆమెను ఈడ్చుకుంటూ వెళ్లి పుస్తెలతాడు తెంపుకొని పోయాడు. కిందపడిన బాధితురాలికి స్వల్పగాయాలయ్యాయి. ఈ విషయం బంధువులకు తెలిపి వారి సహకారంతో సూరారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న బండి రమేష్



గాంధీకి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు



వివేకానందనగర్‌లో గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకుడు వంశీరెడ్డి

మహాత్మా గాంధీకి నివాళి



మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.బి.రాజా



గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న భెల్ ఎస్సీ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు సురేందర్, కమిటీ సభ్యులు



హైదర్‌నగర్ శ్రీరామ్‌నగర్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం కేపీహెచ్‌బీలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రమేష్ వేర్వేరుగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు పాల్గొన్నారు.

వివేకానందనగర్ డివిజన్‌లో..

హైదర్‌నగర్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ వంశీరెడ్డి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. హైదర్‌నగర్ డివిజన్ శ్రీరామ్‌నగర్ కాలనీలో గాంధీ జయంతి సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అహింసతో దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గొప్ప నాయకుడు గాంధీ అని, యువత ఆయన చూపిన మార్గంలో నడవాలన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండలోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాములుగౌడ్, సాయిగౌడ్, నాగభూషణం, రాజు, అరవింద్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్లమ్మబండలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు



గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న భెల్ ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల నాయకులు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదర్‌నగర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): అడ్డగుట్ట 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తులసీనగర్, హెచ్ఎంటీహిల్స్ కాలనీ, భాగ్యనగర్ ఫేజ్-3లో విద్యుత్ ఉండదన్నారు.


అయ్యప్పస్వాముల పీఠం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావు

అయ్యప్ప మాలధారులకు అల్పాహారం పంపిణీ ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప స్వాములకు పోచమ్మ ఆలయ ప్రాంగణం కేరాఫ్‌గా నిలుస్తోందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ మేరకు శ్రీ ధర్మశాస్త్ర భక్తసమాజం ఆధ్వర్యంలో 9వ ఏట అయ్యప్ప మాలధారులకు మధ్యాహ్నం భిక్ష, సాయంత్రం అల్పాహారం కార్యక్రమాన్ని గురువారం పోచమ్మ ఆలయ ప్రాంగణంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. అయ్యప్ప మాలధారులకు పీఠం, అల్పాహారం, భిక్ష ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వూచ రాంబాబు, బీఎస్ఎన్ రాజు, నూతి రాంబాబు నాయుడు పాల్గొన్నారు.


గరికపాటిని సన్మానిస్తున్న బండి రమేష్, విజయ్‌కుమార్‌చౌదరి

గరికపాటి నరసింహారావుకు సత్కారం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): దసరా ఉత్సవాల్లో భాగంగా గరికపాటి నరసింహారావును కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ విజయదుర్గా ఉమామహేశ్వర ఆలయంలో ఘనంగా సత్కరించారు. గరికపాటి ప్రవచనాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రమేష్, ఆలయ కమిటీ ఛైర్మన్ విజయకుమార్ చౌదరి ఆయన్ను ఘనంగా సత్కరించారు. శుక్రవారం మధ్యాహ్నం అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, కేవీఎస్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 19, వంకాయ 35, బెండకాయ 35, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 45, కాకరకాయ 32, బీరకాయ 40, క్యాబేజీ 19, బీన్స్ 65, క్యారెట్ 33, గోబి పువ్వు 25, దొండకాయ 35, చిక్కుడు కాయ 55, గోరు చిక్కుడు 23, బీట్‌రూట్ 28, క్యాప్సికం 53, ఆలుగడ్డ 23, కీర 28, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 40, ఆ కాకరకాయ 90. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.


ఐడీఎల్ ట్యాంక్ మార్గంలో పడిపోయిన డీసీఎం

రోడ్డుపై డీసీఎం బోల్తా

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్ మార్గంలో ఓ డీసీఎం వ్యాన్ బోల్తా పడింది. రెయిన్‌బో విష్వాస్ వైపు నుంచి కూకట్‌పల్లికి వస్తున్న డీసీఎం శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో స్క్రాప్ లోడ్‌తో వెళ్తుండగా ఒక్కసారిగా పడిపోయింది. ఇంజన్ ఉన్న బాడీకి ఏమీ కాలేదు. వెనకాల ఉన్న బాడీ ఒకవైపు ఒరిగి రోడ్డుపై పడిపోయింది. అధిక లోడ్ కారణంగానే జరిగి ఉంటుందని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. సమాచారం అందుకున్న కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఎస్‌హెచ్‌వో ముత్తుయాదవ్ ఆదేశాలతో క్రేన్ సహాయంతో పక్కకు తీశారు. దీంతో ఆ మార్గంలో రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు.

నేడు ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

మియాపూర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మియాపూర్ ప్రగతి ఎన్‌క్లేవ్ పార్కులో అక్టోబరు 4న సాయంత్రం విజయదశమి ఉత్సవ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రాంత కుటుంబ ప్రబోధన్ సంయోజక్ మురళీధర్ రెడ్డి హాజరై ఉపన్యాసం ద్వారా మార్గదర్శనం చేస్తారని ఆర్ఎస్ఎస్ నాయకులు మనోజ్ కుమార్ తెలిపారు. కార్యక్రమం అనంతరం ఇస్కాన్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ ఉంటుందని, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



హైదర్‌నగర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీలో రోడ్డు పక్కన ఓ వ్యక్తి మృతిచెంది ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

బాలానగర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరానగర్‌లో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై బాలానగర్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.38,530 నగదు, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతుండగా పట్టుబడిన సిరిపురం కొండల్‌రావు(24), కోట చిన్నబాబు(45), లక్ష్మీనారాయణ(26), బి.శివ(29), వి.వెంకటరమణ(25)లపై కేసు నమోదు చేసినట్లు సీఐ నర్సింహారాజు తెలిపారు.


ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని కలిసి దసరా శుభాకాంక్షలు చెబుతున్న కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్‌గౌడ్


వివేకానందనగర్ సుమిత్రనగర్‌లోని కనకదుర్గ ఆలయంలో దసరా ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రోజాదేవి


హుడా ట్రేడ్ సెంటర్ రామాలయం వద్ద రావణ దహనం చేస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

వైభవంగా విజయదశమి వేడుకలు

హైదర్‌నగర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): విజయదశమిని పురస్కరించుకుని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని మియాపూర్, ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్‌గౌడ్ కలిసి విజయదశమి శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. వివేకానందనగర్ సుమిత్రనగర్‌లోని కనకదుర్గ ఆలయంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ మాధవరం రోజాదేవి విజయదశమి వేడుకల్లో పాల్గొన్నారు. ఆల్విన్‌కాలనీలో ఫేజ్-2లో స్థానికులు రావణ దహనం చేశారు. ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై జమ్మిచెట్టుకు పూజ చేసి రావణ దహనం చేశారు.

హుడాట్రేడ్ సెంటర్‌లో..

గచ్చిబౌలి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్‌లో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హుడాట్రేడ్ సెంటర్ రామాలయం వద్ద నిర్వహించిన వేడుకలకు కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన జమ్మిపూజలు, రావణదహనం కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.

భెల్‌కాలనీ పరిధిలో..

భెల్‌కాలనీ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): భెల్ టౌన్‌షిప్, ఎంఐజీ కాలనీల్లో విజయదశమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆలయాలు, మండపాల్లో తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకరణల్లో దర్శనమిచ్చిన దుర్గాదేవి గురువారం రాజరాజేశ్వరి అలంకరణలో దర్శనమిచ్చారు. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

రావణ దహనం..

చెడుపై మంచి విజయం సాధించిన రోజుగా చెప్పుకునే విజయదశమి సందర్భంగా పలు ప్రాంతాల్లో రావణ దహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురువారం ఎంఐజీకాలనీలోని రామాలయం, ప్రధాన సెంటర్లలో రావణ దహనం చేశా రు.

శేరిలింగంపల్లిలో..

గచ్చిబౌలి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని మసీద్‌బండ, ఆదర్శనగర్, లింగంపల్లి, తారానగర్, కొండాపూర్, గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లో దసరా వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. గురువారం అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించి పూజలు చేశారు. శుక్రవారం తారానగర్‌లోని ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవిని పల్లకీలో లింగంపల్లి, తారానగర్ ప్రాంతాల్లో ఊరేగించారు.


శమీ పూజలు, రావణ దహనంలో పాల్గొన్న కార్పొరేటర్ సింధు


ఆయుధపూజలో భెల్ ఈడీ కె.బి.రాజా


ఆల్విన్‌కాలనీలో రావణ దహనంలో పాల్గొన్న స్థానికులు


జీహెచ్ఎంసీ కార్మికులకు చీరలు, దుప్పట్లను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఆదర్శ్‌రెడ్డి


మాజీ కార్పొరేటర్ కామిరిశెట్టి సాయిబాబాకు దసరా శుభాకాంక్షలు చెబుతున్న పార్టీ కార్యకర్తలు


ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గాదేవి


విశేష అలంకరణలో దర్శనమిచ్చిన యోగేశ్వరీదేవి


హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ దహనంలో పాల్గొన్న స్థానికులు

యునైటెడ్ హ్యుందాయ్ షోరూంలో 'గ్రాండ్ డెలివరీ డిలైట్ ఈవెంట్' ప్రారంభం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): షేక్‌పేట్‌లోని యునైటెడ్ హ్యుందాయ్ షోరూంలో దసరా పండుగ సందర్భంగా గ్రాండ్ డెలివరీ డిలైట్ ఈవెంట్‌ను షోరూం నిర్వాహకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వందలాది మంది సంతోషకరమైన కస్టమర్లు వారి కుటుంబ సభ్యులతో కలిసి తమ కొత్త హ్యుందాయ్ కార్లను డెలివరీ తీసుకొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. డెలివరీ డిలైట్ ఈవెంట్‌లో భాగంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన నెయిల్ ఆర్ట్, సెల్ఫ్-కారికేచర్ సెషన్‌లు, ఆకర్షణీయమైన మ్యాజిక్ షో, త్రీడీ ఫొటోగ్రఫీ వంటి కార్యక్రమాలను కస్టమర్లు ఆస్వాదించారు. డీజే సంగీత ప్రదర్శనతో వాతావరణం మరింత ఉల్లాసంగా మారింది. ఈవెంట్‌లో పాల్గొన్న వారికి చిరస్మరణీయ అనుభవం ఉండేలా నిర్వాహకులు కార్యక్రమాలను రూపొందించారు. యునైటెడ్ హ్యుందాయ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అశోక్ రాజగోపాలన్ మాట్లాడుతూ.. "మరోసారి, బ్రాండ్ హ్యుందాయ్ యాజమాన్యం కస్టమర్ల పట్ల తనకున్న లోతైన అనుబంధాన్ని నిరూపించుకుందని చెప్పారు. కొత్త హ్యుందాయ్ కార్లను డెలివరీ తీసుకుంటున్నప్పుడు కస్టమర్ల ఆనందాన్ని చూసి ఎంతో సంతోషపడ్డామని పేర్కొన్నారు. హ్యుందాయ్ మోటార్స్ యాజమాన్యం, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. యునైటెడ్ హ్యుందాయ్ ఆటోమోటివ్ పరిశ్రమలో అగ్రగామిగా తన స్థానాన్ని బలోపేతం చేసుకుంటూ, కస్టమర్లకు విలువైన సేవలను అందించడానికి కట్టుబడి ఉందని వెల్లడించారు.



నూతన కార్లను కొనుగోలు చేసి తీసుకెళ్తున్న కస్టమర్లు

'ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలి'

బోరబండ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): మహిళలపైన దాడికి పాల్పడిన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు వై.వెంకటస్వామిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీఆర్ హిల్స్ ఉమ్మడి బస్తీల అభివృద్ధి సంక్షేమ సమాఖ్య ప్రతినిధులు ఓర్సు అడివయ్య, ఎ.అంతయ్య, జె.పి.జ్ఞానేశ్వర్, పి.సంజీవరావు, సి.కేశవులు, నాగరాజు, పి.సాయిలు, డి.శాంతికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం వారు స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. గత నెల 30న బ్రహ్మశంకర్ నగర్‌లోని ఒక ఇంట్లో ముగ్గురు మహిళలపైన తన అనుచరులతో కలిసి దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టారని ఆరోపించారు. తీవ్రంగా గాయపడి మోతీనగర్ ప్రాంతంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళలను పరామర్శించినట్లు చెప్పారు. అనుచితంగా ప్రవర్తించిన వారి విషయంలో పార్టీ పెద్దలు ఆలోచించాలని కోరారు.

మహిళ మెడలోని పుస్తెలతాడు స్నాచింగ్

గాజులరామారం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ఊరు నుంచి బంధువుల ఇంటికి వస్తున్న మహిళ మెడలో నుంచి మూడు తులాల పుస్తెలతాడును గుర్తుతెలియని వ్యక్తి బైక్‌పై వచ్చి లాక్కెళ్లాడు. సూరారం సీఐ సుధీర్‌కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం ముద్దారుకు చెందిన ఇందిర (50) శుక్రవారం సూరారంలో ఉంటున్న బంధువుల ఇంటికి బయలుదేరింది. జీడిమెట్ల డిపో దగ్గర బస్సు దిగి సూరారం వైపు నడుచుకుంటూ వెళ్తుండగా, బైక్‌పై ఆమెను వెంబడించిన దుండగుడు పుస్తెలతాడును లాక్కెళ్లేందుకు యత్నించాడు. దీంతో బాధితురాలు పుస్తెలతాడును రెండు చేతులతో పట్టుకోగా పట్టుతప్పి కింద పడింది. అయినా దుండగుడు వదలకుండా రోడ్డుపై ఆమెను ఈడ్చుకుంటూ వెళ్లి పుస్తెలతాడు తెంపుకొని వెళ్లాడు. కిందపడిన బాధితురాలికి స్వల్పగాయాలయ్యాయి. ఆమె తన బంధువుల సహకారంతో సూరారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.


వివేకానందనగర్‌లో గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకుడు వంశీరెడ్డి


హైదర్‌నగర్ శ్రీరామ్‌నగర్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు


గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న భెల్ ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల నాయకులు

గాంధీకి ఘన నివాళి

హైదర్‌నగర్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ వంశీరెడ్డి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. హైదర్‌నగర్ డివిజన్ శ్రీరామ్‌నగర్ కాలనీలో గాంధీ జయంతి సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అహింసతో దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గొప్ప నాయకుడు గాంధీ అని, యువత ఆయన చూపిన మార్గంలో నడవాలన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండలోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాములుగౌడ్, సాయిగౌడ్, నాగభూషణం, రాజు, అరవింద్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.


మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలకు నివాళులర్పిస్తున్న భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.బి.రాజా


గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి


గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న భెల్ ఎస్సీ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు సురేందర్, కమిటీ సభ్యులు


ఎల్లమ్మబండలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు



సీసీఆర్టీ డైరెక్టర్ రాజీవ్‌కుమార్ నుంచి సర్టిఫికెట్ అందుకొంటున్న తబిత

మెట్‌కానిగూడ పాఠశాల హెచ్‌ఎంకు అరుదైన గౌరవం

షాపూర్‌నగర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మెట్‌కానిగూడ ప్రాథమిక ప్రైమరీ పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న నేలపూడి తబితను అరుదైన అవకాశం వరించింది. ఢిల్లీలో జరిగిన సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రైనింగ్‌కు మేడ్చల్ జిల్లా నుంచి తబిత హాజరయ్యారు. తెలంగాణ నుంచి 9మంది ఉపాధ్యాయులు సీసీఆర్టీకి ఎంపిక కాగా, సెప్టెంబర్ 10 నుంచి 24 వరకు 15రోజులపాటు శిక్షణ పొందారు. శిక్షణ అనంతరం సీసీఆర్టీ డైరెక్టర్ రాజీవ్ కుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల వద్ద జరిగిన కార్యక్రమంలో తబిత మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎంపికలో మేడ్చల్ జిల్లా నుంచి తాను ఎంపిక కావడం గర్వకారణంగా ఉందన్నారు. విద్యావిధానంలో పరిశోధనలు మార్పుల ప్రాముఖ్యతపై వివరించారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన తబితకి సీసీఆర్టీ చేతుల మీదుగా ప్రశంశా పత్రం అందుకోవడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి, పలువురు ఉపాధ్యాయులు పబితను అభినందించారు.

మూర్చతో సెక్యూరిటీ గార్డు మృతి



సయ్యద్ ఖదీర్ పాషా మృతదేహం

దుండిగల్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి) : మూతపడిన ఓ పరిశ్రమలో మూర్చతో సెక్యూరిటీ గార్డు మృతి చెందిన ఘటన దుండిగల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లిలోని పారిశ్రామికవాడలో మూడు నెలల క్రితం మూతపడిన రెడీమిక్స్ పరిశ్రమలో సయ్యద్ ఖదీర్ పాషా (55) సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి ఇతను పరిశ్రమలో మృతి చెంది పడి ఉండగా, నైట్ డ్యూటీకి వచ్చిన మరో సెక్యూరిటీ గార్డు గమనించి దుండిగల్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కంపెనీ ముందు ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు.మూర్చ రావడం వల్ల ఖదీర్ పాషా కిందపడి ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించారు. సాయిబాబా నగర్‌లో ఉన్న మృతుడి కు టుంబ సభ్యులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. మృతుడికి భార్య రెహనా బేగం, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమో దు చేసి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.



ఇటీవల కురిసిన వర్షానికి కూలిపోయిన ప్రహరీ

ప్రాణాలు పోతేగాని పట్టించుకోరా?

- ప్రమాదకరంగా 'హెచ్‌ఎంటీ' ప్రహరీ
- వర్షాలకు తడిసి పది మీటర్లు కూలిన వైనం
- పట్టించుకోని అధికారులు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ పరిధిలో వందలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న హిందుస్థాన్ మెషిన్ టూల్స్(హెచ్‌ఎంటీ) సంస్థ భూమిలో భాగమైన ట్రాక్టర్ ప్లాంట్ పరిశ్రమ చుట్టూ కొన్ని దశాబ్దాల క్రితం ప్రహరీ నిర్మించారు. ప్రస్తుతం ఈ గోడ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తడిసిపోయింది. ఇప్పటికే పది మీటర్ల మేరకు కూలిపోయింది. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చింతల్ రెసిడెంట్స్ నుంచి భగత్‌సింగ్‌నగర్ సబ్ స్టేషన్ వైపు వెళ్లే రోడ్డులో ప్రహరీ ప్రమాదకరంగా ఉంది. ఒకవైపు నివాసాలు.. మరోవైపు ప్రహరీ ఉంది. నిత్యం వందలాది మంది ప్రయాణించే ఈ రోడ్డులో ప్రహరీ కూలిపోయేలా ఉండటంతో అటుగా వెళ్లేవారు భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల పది మీటర్ల మేర ప్రహరీ పడిపోయింది. గోడ పూర్తిగా పాకుడు పట్టి పిచ్చి మొక్కలు మొలిచాయి. పెద్దగా గాలి వీస్తే కూలిపోయే ప్రమాదం ఉంది. పురాతన భవనాలుంటే సమాచారం ఇవ్వాలని, లేదంటే తొలగించాలని ఊకదంపుడు మాటలు చెప్పే అధికారులు ఈవిషయంపై స్పందించడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గోడ కూలి ఎవరైనా చనిపోతేనే స్పందిస్తారా..? దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు.



మరోచోట కూలేందుకు సిద్ధంగా ఉన్న గోడ

గంజాయి ప్యాకెట్ల తయారీదారు అరెస్టు



నిందితుడిని చూపిస్తున్న పోలీసులు

జీడిమెట్ల,అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): నిషేధిత గంజాయిని పొడిగా చేసి దానిని ప్యాకెట్‌లుగా తయారు చేస్తున్న వ్యక్తిని జీడిమెట్ల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. .సూరారం హమీద్‌బస్తీకి చెందిన అస్లాం అలీ(30) కొంత కలంగా గంజాయిని తెచ్చి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఇదే క్రమంలో శుక్రవారం ఉదయం దూలపల్లి ఫారెస్ట్‌లో దాదాపు అరకిలో గంజాయిని తీసుకొచ్చి దానిని ప్యాకెట్‌లుగా తయారు చేస్తున్నాడు. స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు దాడి చేసి గంజాయిని స్వాధీనం చేసుకొని అస్లాం అలీ రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

మహిళ మెడలోని పుస్తెలతాడు స్నాచింగ్

గాజులరామారం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ఊరు నుంచి బంధువుల ఇంటికి వస్తున్న మహిళ మెడలో నుంచి మూడు తులాల పుస్తెలతాడును గుర్తు తెలియని వ్యక్తి బైక్‌పై వచ్చి లాక్కెళ్లాడు. సూరారం సీఐ సుధీర్ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం మద్దూరు గ్రామానికి చెందిన ఇందిర (50) శుక్రవారం సూరారంలో ఉంటున్న బంధువుల ఇంటికి బయలుదేరింది. జీడిమెట్ల బస్ డిపో దగ్గర బస్సు దిగి సూరారం వైపు మెయిన్ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా, బైక్‌పై ఆమెను వెంబడించిన దుండగుడు ఒక్కసారిగా పుస్తెలతాడును లాకెళ్లేందుకు యత్నించాడు. దీంతో బాధితురాలు పుస్తెలతాడును రెండు చేతులతో పట్టుకోగా పట్టుతప్పి కింద పడింది. అయినా దుండగుడు వదలకుండా రోడ్డుపై ఆమెను ఈడ్చుకుంటూ వెళ్లి పుస్తెలతాడు తెంపుకొని పోయాడు. కిందపడిన బాధితురాలికి స్వల్పగాయాలయ్యాయి. ఈ విషయం బంధువులకు తెలిపి వారి సహకారంతో సూరారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మళ్లీ కూల్చివేతలు ఉంటాయా?

- అక్టోబరులో ఉంటాయని గతంలోనే ప్రకటించిన అధికారులు
- ఆందోళనకు గురవుతున్న కబ్జా స్థలాల్లో ఇల్లు నిర్మించిన వారు



హైడ్రా అధికారులు కూల్చి వేసిన పాత చిత్రం

గాజులరామారం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ నిర్మాణాలను గత నెలలో హైడ్రా అధికారులు పలు శాఖల అధికారుల సమన్వయంతో కూల్చి వేసిన విషయం తెలిసిందే. అక్టోబరులో మళ్లీ భారీ స్థాయిలో కూల్చివేతలు చేపడతామని స్థానికులకు చెప్పి వెళ్లారు. ఈ నేపథ్యంలో కబ్జాదారులు వెన్నులో వణుకు పుడుతోంది. గాజులరామారం డివిజన్‌లోని ప్రభుత్వ సర్వే నెంబరు 307లోని గాలి పోచమ్మ, బాలయ్య బస్తీల్లో సుమారు 275 వరకు హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాల కూల్చి వేతలు చేపట్టారు. సెప్టెంబరులో మళ్లీ కూల్చివేతలు చేపడతామన్న అధికారుల హెచ్చరికల నేపథ్యంలో కబ్జాదారుల నుంచి స్థలాలు కొని ఇళ్లు నిర్మించిన వారు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారు. ప్రభుత్వ సర్వే నెంబరు 329, 342ల్లో కొన్ని బస్తీలు ప్రభుత్వ భూముల్లో వెలిశాయి. ఈ బస్తీల్లో కూల్చి వేతలు ఉంటాయా? లేక రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో ఆపుతారా? అనేది వేచి చూడాల్సిందే. ఏదేమైనా హైడ్రా అధికారులు కూల్చి వేతలతో కొనుగోలుదారులు అయోమయంలో పడి పోతున్నారు. 'మా డబ్బులు మాకిచ్చి... మీ ప్లాట్లను మీరు తీసుకోండి' అని కబ్జాదారులను నిలదీస్తున్నారని పలువురు అంటున్నారు. ఈ అంశం దేవేందర్‌నగర్ ప్రాంతంలో చర్చాంశనీయంగా మారింది. ఈ నెలలో హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తే సుమారు 10 బస్తీల వరకు నేల మట్టమయ్యే అవకాశం ఉంది



కుత్బుల్లాపూర్ సర్కిల్ ఆఫీస్ చౌరస్తాలోని సిగ్నల్స్

ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయక అవస్థలు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ సరిగా పని చేయడం లేదు. కుత్బుల్లాపూర్ గ్రామం నుంచి షాపూర్ నగర్ వైపు వెళ్లే వైపు గ్రీన్ సిగ్నల్ పని చేయడంలేదు. రెడ్ సిగ్నల్ పడుతున్నప్పటికీ గ్రీన్ సిగ్నల్ పడకపోవడంతో వాహనదారుల వెళ్లాలా.. వద్దా..? అని అయోమయానికి గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా దసరా

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): దసరా వేడుకలను గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం జెమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. చెడుపై మంచి విజయానికి సూచికగా రావణ దహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కొంపల్లి మున్సిపాలిటీలో రావణ దహన కార్యక్రమంలో నిర్వహించిన శ్రీనిధి ఈవెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటాపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. దసరా సందర్భంగా ప్రజా ప్రతినిధులను, వివిధ రాజకీయ నేతలను కార్యకర్తలు కలిసి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ సిబ్బంది



షాపూర్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్‌కు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



నిజాంపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన దసరా పూజల్లో పాల్గొన్న గ్రామస్తులు



నిజాంపేట గ్రామంలో దసరా పూజల్లో పాల్గొన్న గ్రామ పెద్దలు లీడర్ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ మేకల వెంకటేశం తదితరులు



జెమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న డీసీసీ మాజీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్‌గౌడ్



కొంపల్లిలో అమ్మవారి మండపంలో నిమజ్జన పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ప్రశాంత్‌గౌడ్



దూలపల్లి గ్రామంలో జెమ్మి చెట్టు ఆకులు తెంపుకుంటున్న ప్రజలు

రోడ్డు పక్కనే చెత్త డంపింగ్

- కంపుకొడుతున్న పైప్‌లైన్ రోడ్డు
- చెత్త వాహనాల నిర్వాహకుల నిర్వాకం
- అవస్థలు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని శానిటేషన్, 'రాంకీ' అధికారులు



పైప్‌లైన్ రోడ్డులో డంప్ చేసిన చెత్తాచెదారం

జీడిమెట్ల,అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ శానిటేషన్ అధికారులు, రాంకీ సంస్థ సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జగద్గిరిగుట్ట పైప్‌లైన్ రోడ్డులో ప్రయాణించాలంటే ముక్కులు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. కొంత కాలంగా చెత్త వాహనాల నిర్వాహకులు చేస్తున్న రచ్చతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపైనే చెత్తవాహనాలను నిలిపి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. అంతేకాక రోడ్డుపక్కన చెత్తను డంపింగ్ చేస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. గతంలో ఇదే పరిస్థితి ఉండగా, అధికారులు దీనిని కట్టడి చేశారు. తిరిగి అదే పరిస్థితి నెలకొన్నా. అధికారులు, రాంకీ సిబ్బంది పట్టించుకోకపోవడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగద్గిరిగుట్ట పైప్‌లైన్ రోడ్డులో షాపూర్ నగర్ వరకు ఇదే దుస్థితి ఉంది. చెత్తను రోడ్డుపక్కన వేయకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని దుర్వాసనను అరికట్టాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్.. కాలిపోయిన గృహోపకరణాలు



ఒకదానికొకటి తగులుతున్న విద్యుత్ తీగలు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లో విద్యుత్ వైర్లు ఒకదానికొకటి తగిలి షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇళ్లలోని గృహోకపక రణాలు దగ్ధమయ్యాయి. డివిజన్‌లోని వసంత విహార్‌లో గురువారం రాత్రి అరుణ్‌కుమార్ చౌదరి, మూర్తి ఇళ్లతో పాటు మరో మూడు, నాలుగిళ్లలో టీవీలు, ఏసీలు, ఫ్రిడ్జ్‌లు కాలిపోయాయి. తీగలు ఒకదానికొకటి తగలడంతో పెద్ద శబ్ధం రావడంతో కాలనీవాసులు తమ ఇళ్ల నుంచి బయటకు వచ్చి చూసే సరికి విద్యుత్ వైర్లకు మంటలు వచ్చి కరెంట్ సరఫరా నిలిచిపోయింది. పండుగ హడావుడిలో ఉన్న కాలనీవాసులు ఈ సంఘటనతో అవాక్కయ్యారు. కాలనీలోని విద్యుత్ స్తంభాలకున్న వైర్లు సాగిపోయి వేలాడుతుండటంతో ఒకదానికొకటి తాకి విద్యుదాఘాతం ఏర్పడుతోందని, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో గురువారం రాత్రి ప్రమాదం జరిగిందని పలువురు వాపోయారు.



షాపూర్‌నగర్‌లో మహాత్మాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ తదితరులు



గాంధీ జయంతి సందర్భంగా షాపూర్‌నగర్‌లో కేక్ కట్ చేస్తున్న టీడీపీ జాతీయ ప్రచారకార్యదర్శి దశరథ్ తదితరులు



మున్సిపల్ ఆఫీసులో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుభాష్, సిబ్బంది



దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ కృష్ణ తదితరులు

జాతిపితకు ఘన నివాళి

దుండిగల్, షాపూర్‌నగర్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలతో పాటు కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిళ్ల పరిధిలో గురువారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీలు, బస్తీల్లో వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది బాపూజీ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సత్యం, అహింస తన సిద్ధాంతాలుగా, సహాయ నిరాకరణ, సత్యాగ్రహాలను ఆయుధాలుగా చేసుకొని దేశ స్వాతంత్ర్య సాధన కోసం బాపూజీ చేసిన అలుపెరగని పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం ఆయన ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని కొనియాడారు. దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో శానిటరీ ఇన్‌స్పెకర్ సుభాష్, వార్డు ఆఫీసర్ కృష్ణ, విజయ్, హరికృష్ణ పాల్గొన్నారు. శంభీపూర్‌లో సింగిల్ విండో డైరెక్టర్ జీతయ్య, స్థానిక నాయకులు వెంకటేష్ తిరుమలేష్, మల్లేష్ శివ గుప్త, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

● షాపూర్‌నగర్‌లో మహాత్మాగాంధీ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, కాంగ్రెస్ నాయకులు జయరాం, రంగారావు, సీహెచ్ బుచ్చిరెడ్డి, చాంద్‌పాషా, కృష్ణాయాదవ్, నాగిళ్ల శ్రీనివాస్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

బెల్టుషాపుల్లో మద్యం విక్రయాల జోరు

జీడిమెట్ల, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): గాంధీజయంతి సందర్భంగా మద్యం షాపులు బంద్ ఉన్నా.. జగద్గిరిగుట్ట ప్రాంతంలో బెల్టుషాపుల నిర్వాహకులు దర్జాగా వ్యాపారం సాగించారు. బాలానగర్ ఎస్‌ఓటీ పోలీసులు తూతూ మంత్రంగా మగ్దూంనగర్‌లో గణేష్ అనే వ్యక్తి నిర్వహిస్తున్న బెల్టుషాపుపై దాడి చేశారు. దాదాపు 20 లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. జగద్గిరిగుట్ట ప్రాంతంలో దాదాపు 50 బెల్టుషాపులు నిర్వహిస్తుండగా, కేవలం ఒక్క బెల్టుషాపుపై దాడి చేసి చేతులు దులుపుకోవడంతో చర్చనీయాంశంగా మారింది.